శ్రీసైదాబాద్ టూరిస్ట్ సర్వీస్ హైదరాబాద్ అధ్వర్యాన
సంపూర్ణ ఉత్తర భారతదేశ యాత్ర
60 రోజుల్లో సుమారు 7,200 మైళ్ళ ప్రయాణము ద్వారా కాశ్మీర్, ద్వారక, నేపాల్, బదరీ, కేదార్‌నాథ్ మొదలగు అనేక దివ్యక్షేత్రములు, చరిత్రాత్మక ప్రదేశములను సందర్శించుటకు మహాదవకాశ.
తేది. 11 మే 1966 బుధవారం సా॥ 6 గంటలకు
హైదరాబాద్ గౌలిగూడ, రామ్‌మందిరమునుండి టూరిస్టులు యాత్రికులతో బయలుదేరును. భోజన, ఫలహార, వసతి సౌకర్యములతో రూ. 850/- భోజన సౌకర్యములు లేకుండా మనిషి ఒక్కటింకి రూ. 250/-
వివరాలకు:
అంగం బసవలింగం, వ్యవస్థాపకులు, శ్రీ గంగాధర ముద్రణాలయం, శంకర్ మేన్ హోటల్ ఎదుట, హైదరాబాద్.

గోలకొండ పత్రిక
Estd. 1926 ఎం 102010 సంపాదకులు: ఎస్. సరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No H. 92

వివాహములకు
ప్యూర్ సిల్క్ & బనారస్ చీరెలు
ఆర్. ఆర్. గోపాల్
వత్తర్‌గట్టి, హైదరాబాద్
SABA

సంపుటి: 19 సంచిక: 112 హైదరాబాదు, మంగళవారం 3 5-1966 4 పేజీలు 7 పైసలు

నగరపౌరుల సౌకర్యాలకు ఏటా 6 కోట్లు అవసరం

కార్పొరేషన్‌కు రెండున్నరకోట్లు ఆదాయం మాత్రమే వుందని మేయర్ వివరణ

హైదరాబాద్, మే 2

80 చదరపుమైళ్ళ విస్తీర్ణతలో హైదరాబాదు నగరములో నివసిస్తున్న 4 లక్షలమంది పౌరులకు సౌకర్యాలు కల్పించే నిమిత్తం మున్సిపల్ కార్పొరేషనుకు ఏటా కేవలం రూ. 2.5 కోట్లఆదాయం మాత్రమే వస్తున్నదని మేయర్ శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి నిన్న యిక్కడ వెల్లడించారు.

దారుసుఖాలో పత్రికా విలేకరులతో వారు మాట్లాడుతూ నగరములోని పౌరుల సౌకర్యాలకు ప్రతి ఒక్కరికీ ఏటా రూ. 40 నుండి రూ. 45 తొమ్మిదవ అవసరము ఉంటుందని అకౌంటెంట్ జనరల్ కమిటీ సూచించిన అంశాన్ని తెల్పారు.

ప్రస్తుతం కార్పొరేషన్‌కు కేవలం ఆస్తిపన్నుల ద్వారానే రూ. 90 లక్షలు కేంద్రమొత్తములో ఆదాయము వస్తున్నది.

ఇక కార్పొరేషన్‌కు అష్టాయి పన్నులద్వారా వస్తున్న రూ. 48లక్షల పన్నుల్ని పూర్తిగా రాష్ట్ర ఆర్థిక మంత్రి నగరములో నమూనాఅవుతున్న రాష్ట్ర, కేంద్ర అమ్మకంపన్నుల ఆదాయం మొత్తం నుండి 12.5 శాతము తీసుకోయించడానికి హామీ యిచ్చారని శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి చెప్పారు.

నగరములోని మురుగునీటి కాల్వల నిర్మాణానికి కార్పొరేషన్ రూ. 175 లక్షల అప్పును పేర్కొనగలదు, మోజంజాహీమార్కెట్ వద్ద మూడంతస్థుల మార్కెట్‌ను, అమీర్‌పేటవద్ద రూ. ఒకలక్ష ఖర్చుతో మరో మార్కెట్టును నిర్మించే పథకాలను మేయర్ వివరించారు.

నగరములో గృహనిర్మాణ సంస్థ నిర్మించుతున్న మార్కెట్టులు, పార్కులు తదితర స్థలాలను కార్పొరేషన్‌కు అదిలేయమని ప్రభుత్వం హౌసింగ్ బోర్డుకు సంపాయించిందని, లేగంపేట వద్దనున్న 94 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కార్పొరేషన్‌కు ఉచితముగా ఇవ్వగలదని. అక్కడ ప్రజల విహార్థం పార్కులు మొదలయిన వని నిర్మించదగలవని శ్రీమతి పుల్లారెడ్డి వెల్లడించారు.

ఇమ్లీ వనం

రాష్ట్ర గ్రంథాలయము కెదురుగా నూపినది మధ్యలోవున్న 47 ఎకరాల ముంపునకు గురికాని స్థలాన్ని కార్పొరేషను అభివృద్ధిపర్చి ఇమ్లీ వనము కాదూపాలింత గలదని వారు తెల్పారు.

కమిషనర్ వివరణ

కార్పొరేషన్ పరిపాలనా స్థాయిని మెరుగుపర్చే నిమిత్తం అనేక చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ వెల్లడించారు. 8 వేలకు పైగా పెండింగ్‌లో ఉన్న బిల్డింగు లైసెన్సు దరఖాస్తులను ఆమోదించడము జరిగిందని ఆయన తెల్పారు. పౌరుల జనసరాలను చూడడానికి 5 వర్కిల్స్‌ను రూపొందించి ఒక్కొక్క సర్కిల్‌కు స్పెషల్ గ్రేడ్ కమిషనర్ అధికారంక్రింద పనులు చేయించాలని శ్రీ అజిత్‌సింగు వివరించారు.

ప్రత్యేక అధికారి క్రింద నిజామాబాదు మునిసిపాలిటీ

సంతృప్తికరంగానే పనిచేసిందని నివేదిక వెల్లడి

హైదరాబాద్, మే 2

నిజామాబాద్ పురపాలక సంఘాన్ని 6 ఆగస్టు 1964లో రద్దుచేసి ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. మునిసిపాల్టీ కౌన్సిల్ ఎలెక్టోరేట్ లేక కౌండరీపాలకులను నిర్వహించలేదు. జిల్లా పరిషత్తు మాత్రమే ప్రజల విద్యావసరాలను తీర్చవలసిన వచ్చిందని, మున్సిపాల్టీ ఒక ప్రమాణి కాలం, పిల్లలసంక్షేమ కేంద్రాన్ని నిర్వహించిందని తుదివేదిక వివరిస్తున్నది.

ఆ కాలములో మున్సిపాల్టీ రూ. 1,50,048 అను పారిశుధ్యానికి వ్యయంచేసింది.

ఆర్థిక చర్చలకు శ్రీ అశోక్ మెహతా కెనడా చేరిక

ఒటావా, మే 2

భారత ప్రభుత్వ ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ అశోక్‌మెహతా నివ్వ న్యూయార్కు నుండి కెనడా రాజధాని ఒటావా చేరారు. భారత దేశ వాణిజ్య ప్రణాళికకు కెనడా ఇవ్వ లగల సహాయాన్ని గురించి ఆయన ఇక్కడ చర్చలు జరుపుతారు.

వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఆర్థిక వ్యవహారాల మంత్రి శ్రీ సుందరరామన్ కూడా శ్రీ అశోక్ మెహతా వెంట వచ్చారు.

శ్రీ మెహతా నేడు కెనడా విదేశాంగ మంత్రి పాల్ మార్టిన్‌తోనూ తరువాత ప్రధాని పియర్ ట్రూడోతో కలిసి చించారగించారు.

కెనడా జనాభా 18 మిలియన్లు. పోల్చిచూసుకుంటే అమెరికా అందజేస్తున్నంత సహాయమూ కెనడా నుండి లభిస్తున్నది. ఒకొక్కప్పుడు కెనడా సహాయం ఎక్కువ సౌకర్యప్రదంగా ఉంటున్నది కూడా.

రాష్ట్రపతితో భూటాన్ రాజు సమావేశం

న్యూఢిల్లీ, మే 2

భూటాన్ రాజు ఈవేళ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌తోకలిసి 15నిమిషాల పాటు మాట్లాడారు. విస్తృత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌లు భూటాను రాజును కలిశారు.

నేడు భూటానురాజు పాత ఢిల్లీలోని బుద్ధవిహారాన్ని సందర్శించారు.

నిన్న ఆ డా భూటాను రాజు భారతనాయకులతో సమావేశాలు జరిపారు

ట్రైయినింగ్ కాలేజీకి అభ్యర్థుల ఎన్నిక

డి. పి. ఐ, కి. కళాశాల ప్రిన్సిపాలుకు మధ్యవివాదం

హైదరాబాదు, మే 2

తక్కువ శాలపు బి. యిడి ట్రెయినింగ్ కోర్సుకు అభ్యర్థులను రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ ఎన్నికచేయాలా లేక విద్యాలయ ప్రిన్సిపాల్ ఎన్నిక చేయాలా అన్న వివాదం రాజమండ్రి ట్రైయినింగ్ కాలేజీ విషయంలో బయలు దేరింది.

ఇట్టి విద్యాలయాలు రాజమండ్రిలో ఒకటి, హైదరాబాదులో ఒకటి వున్నాయి.

రాజమండ్రివిద్యాలయంలో చేరుటకు రాష్ట్ర విద్యాశాఖాధికారివందమందినీ ఆ కళాశాల ప్రిన్సిపాలు వందమందినీ ఎన్నిక చేశారు.

విద్యాశాఖాధికారిఎన్నికచేసినవారిని తాను చేర్చుకోనని ప్రిన్సిపాల్ పట్టుపట్టారు.

ఈ విషయాన్ని శాసన మండలి సభ్యులు శ్రీ కూర్మా రావు లు ప్రభుత్వ దృష్టికి తెచ్చారనీ, ప్రభుత్వం అధికారులను అదుపుకి పంపిందనీ తెలుస్తున్నది.

....×

వివిధ భారత సంస్థలకు ఫోర్డు ఫౌండేషన్ గ్రాంటు

న్యూఢిల్లీ, మే 2

భారత దేశంలోని వివిధ సంస్థలకు ఫోర్డు ఫౌండేషన్ 9.76 000 డాలర్ల గ్రాంట్లు ప్రకటించింది.

బెంగుళూరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 8.81,500 డాలర్లు అహమదాబాదులోని మేనేజ్‌మెంటు ఇన్‌స్టిట్యూట్‌కు 3 లక్షల డాలర్లు ఇస్తారు.

అమరావతి ప్రమాదం

ఇప్పటికి చనిపోయినవారు 10 మంది

అమరావతి, మే 2

అమరావతిలో గడచిన మంగళవారం ఉదయం పత్తిగింజల మూటె మిల్లులో సంభవించిన ప్రమాదంవల్ల చనిపోయినవారి సంఖ్య నేటికి 50కి పెరిగింది. గాయాలతో ఆసుపత్రిలో చేర్చబడిన 58మందిలో 48మంది చనిపోయారు. మిగిలిన పదిమందిలో కూడా ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదట.

నాల్గో ప్రణాళికలో పెయ్యి కోట్లు వసూలుకావాలి

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమసలహా సంఘ సమావేశంలో శ్రీభక్త వెల్లడి

న్యూఢిల్లీ, మే 2

నాల్గో ప్రణాళికా కాలంలో మొత్తం పెయ్యి కోట్ల రూపాయలు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంద్వారా పోగుచేయాలని కేంద్రార్థికశాఖ సహాయ మంత్రి శ్రీ బి ఆర్, భగత్ తెల్పారు.

నాల్గో ప్రణాళిక అంచనా వ్యయం రు. 21600 కోట్లు అని నిర్ధారించబడింది. అందులో రు 14500 కోట్లు ప్రభుత్వ రంగంలో వ్యయమౌతాయి.

జాతీయ పొదుపు ఉద్యమపు కేంద్ర సలహా సంఘ సమావేశానికి నిన్న శ్రీ భగత్ అధ్యక్షతవహించారు. మూడో ప్రణాళికలో చిన్న మొత్తాల పొదుపువల్ల 56 కోట్లు లభించాయి. కాని లక్ష్యం 602 కోట్లు ఉంది. రెండో ప్రణాళికలో జరిగిన వసూళ్లు 400 కోట్లు. 1965-66 లో వివిధ పొదుపు పథకాలద్వారా సేకరవు వసూళ్ళు 148 కోట్లువచ్చాయి. ఇవాళ 186 కోట్లు మాత్రమే లభించవచ్చునని అంచనా వేసినట్లున్నారు.

ఏమైనా పొదుపుఉద్యమాన్ని గట్టి విశ్వాసంతోను దృఢనిర్ణయముతోను వ్యాప్తంచేయాలని శ్రీ భగత్ తెల్పారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్, మహారాష్ట్ర సివిల్ సప్లయిమంత్రి వోమి కె. పాటిల్, తమిళనాడు ఆర్థిక మంత్రి కె. ఎల్. డోగ్రా, బిహార్ సహాయమంత్రి శ్రీ అంబికా శరణసింగులు హాజరయినారు.

జాతీయాదాయం తొక్కన పరిశీలించి చూస్తే ఇప్పటికేచిన్న మొత్తాలపొదుపు సొమ్ము కలిపితే ఒక్క శాతం కన్న తక్కువగానే ఉన్నాయని శ్రీ భగత్ పేర్కొన్నారు. అన్ని రకాల పొదుపువసూళ్లు కలిపితే జాతీయాదాయంలో 10 శాతం ఉన్నదని, కాగా మొత్తం జాతీయపొదుపు వసూళ్లలో చిన్న మొత్తాలపొదుపు వసూళ్ళు పదో వంతు ఉన్నాయి.

హిందూ కాలేజీపై ఆరోపణల విచారణకు ప్రత్యేక సంఘం

ఆంధ్ర యూనివర్సిటీ సిండికేట్ చే నియామకం

విశాఖపట్నం, మే 2

మచిలీపట్టణం హిందూ కాలేజీనిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలను విచారించే నిమిత్తము ఆంధ్రయూనివర్సిటీ సిండికేటు ముగ్గురుసభ్యులతో ఒక కమిటీని నియమించింది.

యూనివర్సిటీ సిండికేట్ సమావేశానికి వైస్-ఛాన్సలర్ డా॥ ఎ యల్. నారాయణ అధ్యక్షత వహించారు

హిందూ కాలేజీనిర్వహణలో అనేక మైన అవకతవకలు జరుగుతున్నాయని అకాలేజీ లెక్చరర్‌లు చేసిన ఫిర్యాదు దృష్ట్యా ఈ కమిటీని నియమించారు

భారత-అమెరికా శాస్త్రవేత్తల సదస్సు

భారత దేశంలో శాస్త్రీయ విద్యా, శాస్త్రీయ పరిశోధనల అభివృద్ధికి గల అవకాశాల పరిశీలన

న్యూఢిల్లీ, మే 2

భారత అమెరికా దేశాల విద్యావేత్తలు శాస్త్రవేత్తల సమావేశముపేరిట ప్రారంభమైనది.

ఉభయ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించుటకూ, భారత దేశంలో శాస్త్రవిజ్ఞానం శాస్త్రీయ పరిశోధన పెంపుదలకు తగిన మార్గాలను పరిశీలించుటకు ఈ సమావేశం జరుగుతున్నది.

అమెరికానుండి తొమ్మిదిమంది శాస్త్రవేత్తలు సమావేశానికి వచ్చారు.

శాస్త్రీయ, పారిశ్రామిక విజ్ఞాన విషయాలలో అధ్యక్షులు జాన్సన్ సలహాదారు డోనాల్డు హారింగ్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వంవహిస్తున్నారు

భారత ప్రతినిధి వర్గంలో 16 మంది సభ్యులున్నారు. విశ్వ విద్యాలయ గ్రాంటులసంఘాధ్యక్షులు డా॥ కొఠారీ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వము వహిస్తున్నారు.

సమావేశ ప్రారంభంలో అమెరికా రాయబారి ఛెస్టర్ బౌల్స్ డా॥ కొఠారీ, ప్రేమ్ కిర్పాల్, డా॥ జాన్ విలిస్ ప్రసంగించారు.

నిజమైన ప్రజా ప్రాముఖ్యచట్టంకింద భారత దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నందుకు ఛెస్టర్ బౌల్స్ తమ సంతృప్తిని వెల్లడించారు.

భారత- అమెరికా దేశాలమధ్య, శాస్త్రీయ విద్యా పరిశోధనా రంగాలలో మరింత సన్నిహిత సహకారం నెలకొనగలదన్న ఆశాభావాన్ని డా॥ కొఠారీ వెలిబుచ్చారు.

ఉభయ దేశాల సంయుక్త యాజమాన్యాన "సైన్సు ఫౌండేషన్" ఏర్పడితే మంచిదని వీరన్నారు.

సమావేశానికి సందేశం పంపుతూ భారత దేశంలో విద్యా శాస్త్ర విజ్ఞాన అభివృద్ధికి తమ దేశం చేయగలిగినదంతా చేస్తుందని అమెరికా అధ్యక్షులు జాన్సన్ అన్నారు.

--

నగరంలో 210 తులాల బంగారం పట్టుబడి

హైదరాబాద్, మే 2

నేపాల ఎయిర్‌లైన్స్ కాఠ్మాండు నిన్న ఇక్కడ విదేశీ గుర్తులున్న 81 తులాల బంగారుకడ్డీలను పట్టుకొన్నారు. నిన్న ఉదయం లోంబాయినుండి నగరానికి ట్రైన్‌లోవచ్చిన ఒక ప్రయాణికుని వద్ద ఈబంగారం పట్టుబడింది.

ఆతర్వాత నిన్నసాయంకాలం నేపాల ఎయిర్‌లైన్స్ కాఠ్మాండులో ఒకఇంటిపై దాడిచేసి విదేశీ ముద్రలున్న 180తులాల బరువుగల 18 బంగారుకడ్డీలను స్వాధీనము చేసుకున్నారు.

మలేషియాతో వివాహ పరిష్కారానికి ఇండోనేషియా సహకారం

సైన్యాధినేత సుహార్తో అన్నట్లు సింగపూరు పత్రిక కథనం

సింగపూర్, మే 2

మలేషియాతో వివాదాన్ని సాధ్యమైనంత త్వరగా ఇండోనేషియా పరిష్కరించుకోదలచినదని సైన్యాధినేత లెఫ్టినెంట్ జనరల్ సుహార్తో అన్నట్లు స్టయిట్స్‌టైమ్స్ పత్రిక వ్రాసింది.

తమ విలేఖరికిచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం తెల్పినట్లు కూడా వ్రాసింది

రెండు దేశాలమధ్య యుద్ధంలేదని, బోర్నియో పరిహద్దులలో బ్రిటిష్ సేనల పరిహద్దు ఉల్లంఘనలే సంఘర్షణలకు కారణమవుతున్నాయని వీరన్నారు.

బోర్నియో భూభాగాన్ని కాజేసే ఆలోచన తమకు లేదన్నారు.

వివాదం మనిలా ఒప్పందానుసారం జరుగాలనికూడా వీరు సూచించారు

కాశ్మీర్ ఉత్తర సరిహద్దులు

చైనా, పాకిస్తాన్‌ల రహదారి నిర్మాణ కొలాహలం

న్యూఢిల్లీ, మే 2

కాశ్మీర్ ఉత్తర సరిహద్దుప్రాంతంలో నిర్మాణ కార్యక్రమాలు ప్రయాణపు దారుల్ని పునరుద్ధరించటానికి చైనా పాకిస్తాన్‌లు రెండూ సమిష్టిగా కృషి చేయ నిశ్చయించినట్లు తెలుస్తున్నది. ఈవిషయంగా ఇరువురిమధ్య ఒప్పందం జరిగినట్లు వార్తలు ప్రచురవుతున్నాయి.

ఈ పాంతం భారతదేశానిదేనంది: అయితే పాకిస్తాన్‌దీని అన్యాయంగా ఆక్రమించుకోవటమేగాకుండా "సినో పాక్" పరిహద్దు ఒప్పందాన్నసవరించి కొంతభూభాగాన్ని చైనాకు ఒప్పగించింది.

హుంజా, షిమ్షాల్, చైనా ప్రాంతాలనుంచి సింకియాంగులో కాష్‌గడ్‌కు పూర్వకాలంలో (అనగా 18వ శతాబ్ది ఉత్తరార్థంలో) వాణిజ్య పథకాలు మార్గాలుండేవి: అనాడు పై మార్గాలగుండా భారతదేశం హిమాలయాల కవతల ప్రాంతాల్లో విశేషంగా వ్యాపారాన్ని నడుపుతుండేది. అయితే 19వ శతాబ్దాంతంలో, 20 వ శతాబ్దములో ప్రకృతిసూత ఈ మార్గాల్ని శాశ్వతంగా మూసివేసింది. చైనా పాకిస్తాన్‌లు తమ ఒప్పందానుసారము ఈ మార్గాలను పునరుద్ధరించటానికి, తమ రెండు దేశాల మధ్య వాణిజ్య వ్యాపారాల్ని తమద్వారా జరపడానికి నిశ్చయించినట్లు తెలుస్తున్నది. అయితే పరిహద్దు మధ్య జరగనున్నది వ్యాపారమా లేక ఇది యుద్ధతంత్రమా అని రాజకీయవర్గాలు సందేహాన్ని తెలియచేస్తున్నాయి.

నెల్లూరులో కమ్యూనిస్టు వర్గాలమధ్య ఘర్షణ

మే డే ఊరేగింపుల సందర్భముగా ఎనమిదిమందికి గాయాలు

హైదరాబాదు, మే 2

నెల్లూరుపట్టణములో అతివాద మితవాదకమ్యూనిస్టులుఘర్షణపడగఅర్థరు మితవాద కమ్యూనిస్టులకు, ఇద్దరు అతివాద కమ్యూనిస్టులకు గాయాలు తగిలాయి.

మే డే సందర్భంగా అతివాద మితవాద కమ్యూనిస్టులు నిన్న వేర్వేరుగా ఊరేగింపుల తీశారు. ఈ ఊరేగింపులు రెండు స్థలాలలో బస్‌స్టాండువద్ద క్లాక్‌టవర్‌వద్ద పరస్పరం తటస్థపడగా కర్రలు, రాళ్లతో దెబ్బలాటకు దిగారు. ఈ ఊరేగింపుల వెంటఉన్న పోలీసు వారు పరిస్థితి తీవ్రరూపందాల్చకుండ పి తోడ్పడంతో అర్థరు ఉభయ వర్గాల విడదీశారు.

గాయపడిన అర్థరు మితవాద కమ్యూనిస్టులు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పబడినారు. ఉభయ వర్గాల ఘర్షణ తరువాత క్లాక్‌టవర్ వద్ద జరిగిన మితవాద కమ్యూనిస్టుల సమావేశము అసంపూర్తిగానే ముగిసింది.

అతివాద కమ్యూనిస్టులు ఏర్పరచిన సమావేశంలో డి ఎం. కె. నాయకుడు అన్నాదొరై, మద్రాస్ మాజీ మేయర్ కృష్ణమూర్తి పసంగించారు.

--

ఉత్తర ప్రదేశ్‌లో హిందుస్తాన్ యంత్ర పరికరాల కార్మాగార విభాగం

న్యూఢిల్లీ, మే 2

ఎనిమిది కోట్ల రూపాయల పెట్టుబడితో హిందుస్తాన్ యంత్ర పరికరాల విభాగాన్ని ఉత్తర ప్రదేశ్‌లోఏర్పాటు చేయ నిశ్చయించినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

పరిశ్రమను ఏ ప్రదేశంలో నెలకొల్పేది ఇంకా నిర్ణయించలేదన్నారు.

నగవిద్రోహులపట్ల మెత్తదనం కూడదు

తూర్పునరిహద్దుల రక్షణకు జాగ్రత్త వహించాలని జనసంఘ నాయకుని అభ్యర్థన

జలంధర్, మే 2

తూర్పు సరిహద్దులలో క్రొత్తగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలని, ప్రజలు అప్రమత్తంగా మెలగాలని అఖిల భారత జనసంఘ అధ్యక్షులు బాల్ రాజ్‌మధోక్ హెచ్చరించారు.

ప్రజలను మానసికంగా, శారీరకముగా దేశరక్షణ సమస్యల ఎదుర్కొనడానికి జనసంఘ కార్యకర్తలు, దెబ్బగేట్లు సిద్ధం చేయాలని శ్రీ మధోక్ కోరారు.

నేటి సాయంకాలం జనసంఘ 18వ వార్షిక సమావేశం ముగింపు సందర్భముగా మాట్లాడుతూ ప్రజలకష్టించి పనిచేయాలని లక్ష్యతను పరిపోషించాలని కోరారు. అప్పుడే సరిహద్దులలో ఎట్టి ప్రమాదం ఏర్పడినా మనం సమర్థముగా ఎదుర్కొనగలుగుతామన్నారు.

మూడురోజుల పాటు జరిగిన ఈ వార్షిక సభలకు దేశపు అన్ని ప్రాంతాల నుండి 5వేల ప్రతినిధులు హాజరయినారు. నేడు దేశము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను చర్చించారు దేశరక్షణకు ప్రభుత్వం ఇంకా పటిష్టం చేయాలని నిర్మాణాత్మకమైన ఆర్థిక విధానాన్ని అనుసరించాలని కోరారు.

ప్రజలు జనసంఘ విధానాలను బాగా అవగాహనచేసుకొంటున్నారని వచ్చే జనరల్ ఎన్నికలందు జనసంఘం కాంగ్రెస్‌కు బలీయమైన ప్రతిపక్షంగా తయారుకాగలదని శ్రీ బాల్‌రాజ్ మధోక్ తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఇన్పర్‌లోని జనరల్‌పూర్‌లో పోలీసులు జరిపిన కాల్పులపై విచారణ జరిపినట్లుగా జరుగవలసిన ఈ విచారణ కమీషన్‌లో మధ్యవర్తిత్వానికి తెచ్చి ఇరువురు సైన్యాన్ని ఉపసంహరించాలని మరఱొకచోట శ్రీ గాయపడినవారి కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని జనసంఘం ఒక తీర్మానము ద్వారా కోరింది.

నాగ రచయిత ఉద్యమకారులతో ప్రభుత్వ సంప్రదింపుల జరుపడాన్ని మాని వారిపట్ల ప్రభుత్వం మెత్తదనం చూపక గట్టిగా వ్యవహరించాలని దేశభద్రతను కాపాడాలని సరోతీర్మానంలో కోరబడినది.

భారీపరిశ్రమ ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, మే 2

1964-65లో మనదేశంలోఉత్పత్తి అయిన అన్నిరకాల భారీపరిశ్రమల అంతకు పూర్వం సంవత్సరముకన్నా 91.19లక్షల చదరపు మీటర్లు అధికం. 1964-65లో 806 26 లక్షల చదరపు మీటర్ల భారీపరిశ్రమ ఉత్పత్తయ్యింది. 1963-64లో 715.07 లక్షల చదరపు మీటర్లు ఉత్పత్తి చేయబడింది.

భారీగ్రామ పరిశ్రమల కమిషన్ విడుదల చేసిన 1964-65 వార్షిక నివేదికలో పంచదార ఖండసక్కెర చర్మ పరిశ్రమలు, మట్టిపాత్రలు, సబ్బు, ఆహార మానెలు చేతి తయారీ కాగితం అగ్గిపెట్టెలు, ఇనుపసామానుల తయారీ పరిశ్రమల ఉత్పత్తి గూడా పెరిగినదని తెలుపుతున్నది. ఈ సమీక్షా కాలములో భారీ గ్రామపరిశ్రమల కమిషన్ 19.15 లక్షల మందికి ఉద్యోగాన్ని చూపింది.

భాషా ప్రాతిపదికపై పంజాబు విభజన

రమణీకవనగర్ (జలంధర్) మే 2

పంజాబును భాషా ప్రాతిపదికమీద విభజించాలని నమ్మిన ప్రజలను మోసగించటమేనని ఇది చాలా దురదృష్టకరమనీ భారతీయజనసంఘం విమర్శించింది.

నేటి ప్రతినిధుల సమావేశములో ఆంగీకరించబడిన తీర్మానములో ఈ విషయం వివరించబడింది.

బంగారం కంట్రోలు ఉత్తర్వు రద్దు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో డిమాండు

న్యూఢిల్లీ, మే 2

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సరంసభ్య సమావేశములో నేటి సాయంత్రము ఇద్దరు సభ్యులు బంగారు కంట్రోలు నిబంధనల తొలగించాలని కోరారు.

లోకసభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చలో బంగారు కంట్రోలును రద్దు చేయాలనికోరిన శ్రీ కె.హనుమంతయ్య నేడు పార్టీసమావేశంలో తిరిగి తన వాదనను లేవనెత్తారు. ఈ తనిని తులసీదాస్ జాధవ్ బలపరచారు.

ఆర్. కె. ఖాదిల్కర్ గూడా బంగారుకంట్రోలు ఉత్తర్వు అమలును సమీక్షించాలన్నారు. ఈ ఉత్తర్వు ద్రవ్యోల్బణాన్ని పెంచడానికి తోడ్పడిందని ప్రభుత్వధాన్యంకులే బంగారము వ్యాపారము చేస్తే బాగుంటుందని సమాజంలో బంగారము ప్రతిష్ఠతిని సమీక్షించాలని కోరారు. గడచిన రెండు సంవత్సరాలలో స్వర్ణకారుల పునరావాసానికయి ప్రభుత్వము రు. 10 కోట్ల వరకు ఖర్చుచేసిందని ఈ మొత్తం ద్రవ్యోల్బణాన్ని పెంచినదని శ్రీ హనుమంతయ్య వాదించారు.

ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి గాంధి అధ్యక్షత వహించారు.

యాలాల్ జిల్లాపరిషత్తు పాఠశాల వార్షికోత్సవం

యాలాల్, మే 2

యాలాల్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల వార్షికోత్సవానికి హైదరాబాదుజిల్లాపరిషత్తు ఛైర్మన్ శ్రీ యం బోజిరెడ్డి అధ్యక్షత వహించారు. పాఠశాల భవనాలను నిర్మించే నిమిత్తం ప్రభుత్వము సహాయపడాలని వారు విజ్ఞప్తిచేశారు.

అతర్వాత డి. సి. సి. ప్రెసిడెంట్ శ్రీ యస్. చెన్నారెడ్డి, జాండూగు పంచాయతీసమితి ప్రెసిడెంటు శ్రీ కె. బిచ్చిరెడ్డి కూడా ఉపన్యసించారు.

రాష్ట్రంలో వ్యవసాయదారుల ప్రోత్సాహ పథకాలు

హైదరాబాదు, మే 2

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే అధికముగా సాధించే నిమిత్తం ప్రభుత్వము రైతాంగానికి అనేక రకాల ప్రోత్సాహము కల్పిస్తున్నది.

ప్రస్తుతం మణుగుకు 2 రూపాయల చొప్పున లేదా ఇస్తారు రు. 4 చొప్పున మేలు రకం విత్తనాల అమ్మకముపై రైతులు ఇస్తున్నారు

కరీంనగర్ ప్రోత్సాహ పథకాలు ఇవి:

చక్కెర ఫ్యాక్టరీ మండలాల్లో చెరకు పంటకు అవసరమయ్యే ఫెర్టిలైజర్లు చక్కెర ఫ్యాక్టరీల ద్వారా పద్దీలేకుండా అందజేయబడుతున్నాయి

అన్ని పంటలపైన క్రిమిసంహారక శాఖల అమ్మకంపై 50 శాతం సబ్సిడీ ఇవ్వబడుతున్నది.

అభివృద్ధికర వ్యవసాయ పరికరాల విషయంలో 35 శాతం దాకా సబ్సిడీ ఇస్తున్నారు.

కానికి రు. 750 చొప్పున బావుల త్రవ్వకం సబ్సిడీ కూడా రైతుకు లభిస్తున్నది.

వాగ్లేళ్ల కీటకం విమూవాల ద్వారా పంటలపయి క్రిమిసంహార కౌషధాలు చల్లే ఏర్పాటు పారంభింపబడింది. ఈ ఏర్పాటునురైతాంగం క్రమక్రమంగా వాడుకోడానికి అలవాటు పడింది. వరి ప్రతి. వేరుసెనగ మున్నగు రేంల్లో 70 వేల ఎకరాల మేరకు ఈ సౌకర్యపు స్ప్రేయింగ్ జరిగిందని తెలుపుతున్నారు. 1966-67లో 85 వేల ఎకరాల వరి, వేరుసెనగ పంట రేంల్లో క్రిమిసంహార కౌషధాలు చల్లించడానికి వ్యవసాయ శాఖ తలపెట్టింది.

హైదరాబాదు నగర నీటి సరఫరా

తమకు అప్పగించాలని మునిసిపల్ కార్పొరేషన్ అభ్యర్థన

హైదరాబాదు, 2 మే

నగరనీటిసరఫరాను తమకు అప్పగించాలని నగర మునిసిపల్ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరింది.

1956సంవత్సరం మునిసిపల్ కార్పొరేషన్ నీటిపన్నును వసూలుచేస్తున్నదని వారి ప్రస్తుతం నీటిఖర్చులు హైదరాబాదు పౌరులు మాత్రమే వసూలు చేస్తున్నది.

ఈ తేడాను తొలగించుటకు వీలుగా హైదరాబాదునగర నీటి సరఫరాను తమకు అప్పగించాలని కార్పొరేషన్ కోరుతున్నది.

వివాహములకు క్రొత్త సరుకులు
N.N CLOTH MERCHANT
నలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైదరాబాద్.

అంజలి

ఫోన్: 74915

ప్రతిరోజు ఉ॥ 10.30 గం॥

అత్యుత్తమ చిత్రం:

మాయల మారి

కొత్త ప్రింటు

తా: అంజలి, నాగేశ్వరరావు, ముక్కామల, శివరావు.

దర్శకత్వం: పి. శ్రీధర్

1-30

ఉదయం ఆటలలో ప్రథమ పర్యాయం

నేటినుండి గురువారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11-30 కు

ప్రత్యేక ఆటలు

సీతారామ కళ్యాణం

తా॥ ఎన్. టి. రామారావు, వి. సరోజ, హరనాథ్, గిరిజాదేవి.

కమల్ - హైదరాబాద్

9వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సంగీతం:

సి. పుల్లయ్య ఘంటసాల

తా: యస్.టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన్ బాబు.

సాగర్ అంజలి

హైదరాబాద్ నిం॥ దాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

4వ వారం

లక్ష్మీటాకీస్ - (వరంగల్)

-పూర్ణా పిక్చర్స్ వారి

8వ సంయుక్త వారం

ఎ. వి. యం. వారి

లవ కుశ

కలర్ ఫిల్మ్ కంపెనీ వారి

నిర్మాత: కొత్తపల్లి రవిచంద్ర దర్శకత్వం: కమలాకర కామేశ్వరరావు సంగీతం: లక్ష్మీ కాంత్ ప్యారేలాల్

రాయల్, ఆషా

హైదరాబాద్

నటరాజ్ - నిం॥ దాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

—మూవీస్ విడుదల.

సూరత్‌లో అగ్ని ప్రమాదం

2 లక్షల ఆస్తి ధ్వంసం

సూరత్, మే 2

సూరత్ నగరంలోని పట్వారీ ప్రాంతంలో ఈ ఉదయం పెద్ద అగ్ని ప్రమాదము సంభవించి 2 లక్షల విలువగల ఆస్తి పరుత్తరామ్ ప్రీతి అయింది. ఈ అగ్ని ప్రమాదంలో గడ్డివాములు, గుడిసెలు, పశువుల కొట్టాలు భస్మమయినాయి. మంటలు పదిమైళ్ళ దూరము వరకూ కనిపించాయి.

ఈ అగ్ని ప్రమాదంవల్ల 2వేలమంది నిరాశ్రయులయ్యారు.

ఐదు ఫయిరింజనులు వచ్చి మూడు గంటల సేపు ప్రయత్నించిన విమ్మట మంటలు అదుపులోకి వచ్చాయి.

కాకినాడ నగరాభివృద్ధి సంఘ
వైశాఖ శుద్ధ త్రయోదశి
ఉ 7-8 ఉపరిచతుర్దశి
తె 4-39 చిత్రి రా 8-58
వర్జ 12-7 మొ॥ 1-16 వరకు
(శాలివాహనశకము : 13-2-1888)
3-5-1966 మంగళవారము

గోలకొండ పత్రిక

హైదరాబాద్ నెం॥ 35281

3 మే 1966 మంగళవారం

రేషనింగు-ధరలు

—(o)—

జంటనగరాలలోను, విశాఖపట్నంలోను రేషనింగ్ ప్రవేశపెట్టి మూడు నెలలు గడుచునరికి ప్రభుత్వమే ధరలు పెంచవలసి వచ్చినది. ఈ నెల 1వ తేదీనుండి రేషన్ దుకాణాలలో యిచ్చే సన్నబియ్యం, దొడ్డు బియ్యం ధరల్ని ప్రభుత్వం పెంచినతీరు చూసినప్పుడు రేషనింగ్ ఉన్నప్పటికీ నిశ్చింతగా ఒక తీరు రేటుకు ఆహార ధాన్యాలు లభ్యమవుతాయన్న నమ్మకం ప్రజలు పెట్టుకోగూడదని తేలుచున్నది. రేషనింగు లేనప్పుడు కిలో బియ్యం 80 పైసలకు, రూపాయికి, 12 పైసలకు అమ్ముచున్నారని ఫిర్యాదులు చేరుచుండెడివి. ఇప్పుడు ప్రభుత్వమే కిలో 90 పైసలుదాటి అమ్ముచున్నది. మరో మూడు నెలలకో ఈ లోపునకో ఈ రేటు రూపాయి దాటదని ప్రభుత్వము హామీనివ్వగలదా?

రేషనింగును గురించి భయపడే ప్రజలను ఈ రేటు హెచ్చింపు మరింత భయపెట్టుచున్నది. రేషన్ ధాన్యంధరలు ఎందుకు పెంచవలసివస్తున్నదో ప్రజలెరుగరు. ప్రభుత్వము చెప్పదు. నిర్ణయాలను ప్రకటించడమేగాని ఆ నిర్ణయాల సామంజస్యము, అవశ్యకత వివరించి ప్రజల విశ్వాసమును చూరగొనే పద్ధతిని రేషనింగ్ అధికారులు ఎందుకు అనుసరించుట లేదో అంతకన్న తెలియదు. ఫలానా రేటు బియ్యమును కొనుటకు సిద్ధపడి రేషన్ దుకాణాలకు వెళ్ళిన ప్రజలకు ఆ రేటు బియ్యము దొరుకునో లేదో సందేహమే. రకరకాల ఆదాయవర్గాలకు ఉద్దేశించి ఇవ్వవలసిఉన్న రకరకాల బియ్యము దుకాణాలలో సిద్ధముగా ఉండవు. దుకాణాదారులు తమకు స్టాకులు విడుదల చేయలేదనీ రేషనింగు నిబంధనలు కడుకఠినముగా మన్నవనీ ప్రజలకు తెలుపుచూ ప్రభుత్వ విధానాలపట్ల ప్రజాభిప్రాయము విరుద్ధముగా తిప్పగల అవకాశములను ప్రభుత్వం స్వయంగా ఎందుకు కల్పించుచున్నదో అర్థముకాదు. ఆహార రంగమునకు సంబంధించిన ఇట్టి అనేక యక్షప్రశ్నలకు జవాబు లిచ్చు ధర్మరాజు లెవ్వరూ కానరారు. ఒక చెప పంచదార సబ్సిడీ రేటుకు విదేశాలకు పంపడంలో నష్టాన్ని ఎదుర్కొంటూ కూడా రేషన్ కార్డులపై పంచదార కోటా మళ్ళీ పెంచియున్నారు. సెనగపప్పు మైదా కూడా కొంతైనా పెంచియున్నారు గాన ప్రధానాహారమును మానివేసి అలవాట్లు మార్చుకొని మిఠాయిలుచేసుకు తినుటకైనను యిప్పుడు అవకాశము లభించుట సంతసింపవలసిన విషయము.

నిర్ణీత ధరకు నిర్ణీత రకం ఆహారధాన్యం లభించగలదన్న నమ్మకమే లేనప్పుడు రేషనింగు వలన కలిగిన సౌకర్యమేమి? స్వేచ్ఛావ్యాపారమువలన కలిగిన నష్టమేమి? వ్యాపారస్తులు ధరలు పెంచినట్లే ప్రభుత్వమునూ ధరలు పెంచుచున్నదనుమాట ఎందుకు రాసలసి వచ్చుచున్నది? రేషనింగుఉన్నందున సక్రమ పద్ధతిని అదనపు అవసరాలకు పర్మిట్లుపొందుటకు పడవలసిన కష్టాలు చేయవలసిన పైరవీలు తప్పవు, నిజమే. కాని పరపతి నుపయోగించి రేషన్ దుకాణాల నుండియే బస్తాలకు బస్తాలు రహస్య పంపిణీ జరుగుటకు అభ్యంతరాలు ఉండవనుటకు కూడా అనేక వదంతులు వినిపించుచుండును. రేషన్ కార్డులపై ఇచ్చే అన్ని పదార్థాలను కార్డుదారులు తీసుకోడం లేదని ఎల్లరికీ తెలుసు. ఇలా మిగిలిపోయినకోటాపదార్థాలు బ్లాక్ మార్కెటుకు ఎక్కక పోవు. ఇటువంటి పద్ధతులకన్న ఏ ఆదాయవర్గంవారి ఆహారావసరాలు ఎట్టివో ఈ మూడు నెలల రేషనింగు అనుభవంవైదుకాణాదారులనుండివినియోగ వివరాలు సేకరించి ప్రభుత్వమే అవసరాలనుబట్టి ధాన్యం కోటాలను సవరించితే బాగుండదా? రేషనింగును సిద్ధాంతరీత్యా ప్రవేశపెట్టి నడపడంకన్న అమలుకూల్యరీత్యా ప్రయోగకరంగా నిర్వహించడానికి ప్రభుత్వము పూనుకోవాలి.

దేశమంతా ఒకయూనిట్‌గా ఉండి సర్వసమస్యలప్రభావాన్ని ఎదుర్కోవలసి వస్తున్నప్పుడు కొన్ని కొన్ని పట్టణాలకే రేషనింగును ప్రవేశపెట్టి మిగతా దేశాన్ని స్వేచ్ఛావ్యాపారానికి గురిచేయడంకన్న యావత్తు దేశానికి రేషనింగును ప్రవేశపెడితే ఆహారపులోటు సత్వరం తొలగిపోవడానికి తగినంత ధాన్యం నిల్వలు ఒకటి రెండు సంవత్సరాలలోనే చేకూరగలవు కదా! ఆహార సమస్యనుగాని మరే సమస్యనుగాని నిజముగా పరిష్కరించు చిత్తశుద్ధి ఉన్నదా లేదా అను సందేహము పుట్టించు వైఖరిలో ప్రభుత్వము నిర్వహించుట పాడికాదు. ఆమధ్య కిరసనాయిలుకై బంగారమువలె ఎగబడినారు. కొంత సందడి తగ్గినది. మళ్ళీ ఇప్పుడు డబ్బాలు పట్టుకొని దుకాణాల వెంట తిరుగుతూ క్యూలు కడుతున్నారు. ఇంతటి అవ్యవస్థ ఎందుకు ఏర్పడాలి? కిరసనాయిలు లోటు లేదుగాని పంపిణీవ్యవస్థ లోపముగా ఉందని మంత్రిగారు ప్రకటన చేస్తున్నారంటే పంపిణీ వ్యవస్థపట్ల ప్రభుత్వం చేతకాని దవుతున్నదని పరోక్షంగా అంగీకరించినట్లేకదా! ప్రజాసౌలభ్యాలలో ఇంతటి అవాలోచితమైన అవ్యవస్థను నిశ్చావసరాలపట్ల సహించవలసిందని ప్రజలకు వచ్చజెప్పుటెట్లు?

ప్రభుత్వపు నిర్ణయాలను గైకొనునప్పుడు, వాటి నిమలు పరచునప్పుడు వాస్తవికాధారాలను ప్రాతిపదికగా చేసుకొనవలయునని కోరుచున్నాము. మన నిర్వహణ సరిగా లేకున్నప్పటికీ ప్రజలు వాని బ్రతుకుతెరువు వారు చూసుకొనుచున్నారు కదా అను ఆలసత్వము ప్రభుత్వయంత్రాంగమున ప్రవేశింపరాదు. ప్రభుత్వమనిన నిష్క్రియము. ప్రభుత్వాధికారులనిన లేనిపోని కక్ష. ప్రభుత్వ విధానాలనిన అస్థిరములన్న భావన ప్రజలలోని కొన్ని వర్గాలలో నైనా పొడసూపరాని అదనులో దేశము ప్రతిక్రమించుచున్నదని ఎల్లరు గ్రహించవలెను.

అన్నిపార్టీల శాసనసభ్యులూ కలసి ముఖ్యమంత్రిని ఎన్నుకొనాలి

కేవలం ఏకపక్ష మంత్రివర్గాలు ఏర్పడాల్సిన అవసరమేమీలేదని త్రిజయప్రకాశ్

కలకత్తా, మే 2

ఈసారి జనరల్ ఎన్నికల సమ్మట ముఖ్యమంత్రులు తమ మంత్రిమండలులను ఏర్పాటుచేసేప్పుడు అందర్నీ తమ పార్టీ వారినే పెట్టుకోవాలని ఎక్కడా లేదు అని పరోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న ఇక్కడ మార్వాడీ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ఈనాడు మన ప్రజా స్వామ్యవిధానంలో పాతుకుపోయిన బలహీనతను తొలగించాలంటే అయా రాజనీతజ్ఞులు ఎన్నికయిన ప్రజా ప్రతినిధులందరూ-అన్ని పార్టీలవారూకలిసి- ముఖ్యమంత్రుల్ని ఎన్నుకునేపద్ధతి పెట్టాలని శ్రీజయప్రకాశ్ సూచించారు.

ఎన్నికల తళాఖాలన్నిపార్టీలవారూ తమ తమ పార్టీ విశ్వాసపాత్రతనుమరిచిపోవాని. అంతకాలనీ ప్రజాప్రతినిధులుగా వే వ్యవహరించాలి ఇతర పార్టీలలో సమర్థులయినవారిని మంత్రులుగా నియమించడంలో విముఖం ఉండరాదు అని శ్రీజయప్రకాశ్ అన్నారు. కొంతకాలకు స్వర్గీయలాల్ బహద్దర్ శాస్త్రి ప్రసంగించి వెళ్ళిన విధానంప్రకారం ప్రభుత్వసాధారణ విశ్వాసాల విస్తారణకుముందు ప్రతిపక్షాలవారితో సంప్రదించడం శ్రీమతి ఇందిరాగాంధి కూడా కొనసాగించాలని శ్రీజయప్రకాశ్ అన్నారు.

అధిక ఫలసాయానికై 10.05 లక్షల ఎకరాల్లో కృషి

హైదరాబాదు, మే 2

రాష్ట్రములో అధికాహారోత్పత్తి ఉద్యమ కార్యక్రమంకింద 1966-67 లో 10.05 లక్షల ఎకరాల భూమిలో ఎక్కువ దళసాయాన్నిచ్చే పలురకాల ఆహార ధాన్యాలు పండించడానికి నిర్ణయించబడింది.

ఈనెల ప్రారంభంలో ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశములో జరిగిన నిర్ణయాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించి నిర్ణయించింది. ఈ విషయంగా శాసనసభ తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధనుగూర్చి వివరిస్తూ పలు రకాల హైబ్రిడ్ జొన్న మొక్కజొన్నలనుంచి మేలు రకాలు ఎన్నుకోబడినవని ఇవి మామూలు విత్తనాల కంటే మూడు నుండి మూడు వందల శాతం అధిక ఫలసాయాన్నివ్వగలవని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా॥ టి. వి. రెడ్డి వెల్లడించారు. అభివృద్ధి చేయబడిన ఈ రకరకాల విత్తనాల్తో గత సంవత్సరాలలో భారీ ఎత్తున ప్రయోగాలు చేయటము జరిగిందని అందువలన వస్తున్నదాన్ని గురించి భయపడవలసిందేమీలేదని శ్రీ రెడ్డి హామీ ఇచ్చారు.

ప్రభుత్వ నిర్ణయంలోని ప్రశంసించవలసిన అంశాల్నిగూర్చి అయనమాట్లాడుతూ ఉత్తమ ఫలితాల్ని పొందటానికిగాను సూచనాంశాల్ని గూడా వివరముగా ప్రత్యేకంగా పరిశీలించి నిర్ణయాలు చేయటం జరిగిందని, విత్తనాలసరఫరా సాధ్యమైనంత త్వరగా రకరకాల రైతులకు అందించేందుకు కృషి, పాయిదాల పద్ధతిలో రైతు డబ్బుమదెల్లించటానికి అవకాశాలు తెరుగుల నియోగాలకు కృషి వివిధ రకాల ఎరువుల సరఫరాలను గూర్చి ప్రభుత్వము ముందు జాగ్రత్తలో తగు కార్యక్రమాన్ని రూపొందించడలచటం ముదావహమని ఈపథకంజయప్రదం కాగలదని తాము ఆశిస్తున్నామని శ్రీ రెడ్డి తెలిపారు.

(యు.పి.యస్)

సైల్ కోటచుట్టూ మరో ఇచ్చోగిల్ కాలువ

న్యూఢిల్లీ, మే 2

లాహోర్ నగరంచుట్టూ సర్వరక్షక ఇచ్చోగిల్ కాలువలాగా, రావి నదికి దక్షిణ దిశగా ఒక కాలువను పారిస్తాను పర్వరుస్తున్నట్లు పాకిస్తాన్ వార్తలు చేరాయి.

25-30 అడుగుల వెడల్పుగల ఈ కాలువ ప్రతిపాదకం పనులు ప్రారంభమయ్యాయని, దీనిలు నదీజలాలను ఈ కాలువకు మళ్ళించటం జరుగుతుందని తెలుస్తున్నది.

పాకిస్తాను సమర సన్నాహాలు చేస్తున్నదనటానికి ఇది మరొక నిదర్శన అని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తగు వివరాలు లోపం కలిగిస్తున్నవి. భారత ప్రభుత్వం వ్యాఖ్యాన చేయక మౌనం వహించింది.

తిరుగుబాటు కాంగ్రెస్ వాదులచే నూతన పార్టీ

కలకత్తా, మే 2

పశ్చిమ బెంగాల్‌లోని తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు "బెంగాల్ కాంగ్రెస్" అనే నూతన రాజకీయ పార్టీని ప్రారంభించారు. ఈ పార్టీకి పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రెసిడెంట్ శ్రీ అజయకుమార్ ముఖర్జీ నాయకులు.

బెంగాల్ వి.వి.సి.లో శ్రీ ముఖర్జీ పట్ల విశ్వాస రాహిత్యాన్ని తెలియచేసిన తర్వాత ఒక వర్గంచీలిపోయి మొన్నటి వరకు బెంగాల్ కాంగ్రెస్ కార్యకర్తల సభ అని వ్యవహరించింది.

ఈసభ ప్రస్తుతం శ్రీముఖర్జీ నాయకత్వంలో "బెంగాల్ కాంగ్రెస్" అని కొత్త పేరును ధరించింది.

బల్గేరియాలో డాకూలి గ్రామం గల్లంతు

సోఫియా (బల్గేరియా), మే 2

అధికవృష్టివల్ల వర్తుజాలను గ్రామం ఎగువన కాల్కన్స్‌లోఉన్న ఒక డాం తీటులువారి కూలిపోయినప్రమాదంలో అనేక వందలు, గ్రామాలూ ధ్వంసం కావడమేకాక పలువురుచనిపోయారు.

పైనిరత్నాందాలువచ్చి ప్రజల రక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి.

వర్తుజా గ్రామం పూర్తిగా నాశనమైపోయినట్లు తెలుస్తున్నది. ఈ గ్రామ ప్రాంతం తగరం, తుత్తి వాగం, పొడి, రాగి గనులున్న ప్రాంతం. ఇక్కడి ఖనిజ కర్మాగారాలకు డామ్ నుండి నీరు సప్లయి అవుతుండేది.

కాకినాడ రేవునువిస్తరింపచేసే అవకాశం

కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ పరిశీలించిందని శ్రీ టి.వి. రాఘవులు వెల్లడి

హైదరాబాద్, మే 2

తైలదిల్లా (మధ్యప్రదేశ్) నుండి ఆపాన్‌కు ముడిఇనుమును ఎగుమతిచేసే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం కాకినాడ రేవును విస్తరింపచేయాలని నిర్ణయించినదని మొన్న ఇక్కడ పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు వెల్లడించారు.

కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ జాతీయ ఖనిజ అభివృద్ధి కార్పొరేషనుతో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నదని కాకినాడ దేశంలోని పెద్దరేవులలో ఒకటిగా అన్నికాలాలలో ఉపకరించే విధంగా నిర్మించబడగలదని ఆయన పత్రికాలేఖరులతో చెప్పారు.

తైలదిల్లానుండి కాకినాడకు ముడి ఇనుమును సరఫరా చేయడానికి ఒక కన్వేయర్ బెల్టు నిర్మాణానికి కాకినాడ రేవును విస్తరించే అవకాశాల పరిశీలనకు కేంద్రప్రభుత్వం అమెరికన్ నిపుణులను కోరింది. తైలదిల్లానుండి కాకినాడ మధ్య దూరం 180 మైళ్ళు.

ప్రస్తుతం తైలదిల్లానుండిఆపాన్‌కు యేటా 60 లక్షల టన్నుల ముడి ఇనుమును విశాఖపట్నం రేవు నుండి ఎగుమతి చేస్తున్నారు. త్వరలో దీ మరో 40 లక్షల టన్నుల ముడి ఇనుమును అదనముగా ఎగుమతి చేయడానికి విశాఖరేవువద్ద సౌకర్యాలు లేవు. అందువలన కాకినాడను పెద్దరేవుగా నిర్మించే అవకాశాలను కేంద్రరవాణా మంత్రిత్వశాఖ పరిశీలించిందని మంత్రి చెప్పారు.

శ్రీ రాఘవులు కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర పరిశ్రమలశాఖతో రాష్ట్రంలోని చిన్నరేవుల అభివృద్ధికి కృషిచేయగలదని చెప్పారు. భీమునిపట్నం, కృష్ణపట్నం, నర్సాపురం, సూర్యలంక, బాడరేవులను కేంద్రంనుండి ఆర్థికసాయం కొని అభివృద్ధి అభివృద్ధి పరచగలమని వారు అన్నారు.

ఇండో-అమెరికన్ ఫౌండేషన్ ఆశయం

అమెరికన్ సంస్కృతి ప్రచారానికి కాదని శ్రీ చాగ్లా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

అమెరికా సహాయంతో భారతదేశములో నెలకొల్పనున్న ఇండో-అమెరికన్ ఫౌండేషన్‌పట్ల విన్న లోకసభలో శ్రీ భగవత్ ఝా ఆజాద్, శ్రీ యస్. యన్. మిశ్రాతోపాటు అనేక మంది అనుమానాలు వెలిబుచ్చారు.

విద్యామంత్రి శ్రీ చాగ్లా ఫౌండేషన్ స్థాపన ఆశయాలను స్పష్టీకరిస్తూ ఈ సంస్థను అమెరికను సంస్కృతి ప్రచారానికిమాత్రం నెలకొల్పడంలేదని దేశములోని విద్యాసంస్థల సహాయార్థము విజ్ఞాన రంగములోని పరిశోధనలకు తోడ్పడే నిమిత్తం మాత్రమేస్థాపించబడగలదని చెప్పారు.

గుజరాత్‌లో సిమెంట్ పరిశ్రమ

అభివృద్ధికగల అవకాశాలు

రాజకోట, మే 2

రాష్ట్రంలో విరివిగా నున్నపురాయి లభించటంవలన, తదితర ప్రత్యేకతలుగల సౌకర్యాలతోనూ ఉండటంవలన, సిమెంట్ ఉత్పత్తి 15,75,180 మెట్రిక్ టన్నుల నుండి 22,98,180 మెట్రిక్ టన్నులకు పెరగగలదని గుజరాత్ ప్రభుత్వ భూగర్భనిధులు, గనులశాఖా డైరెక్టర్ డా. జి.జి.కె-శాస్త్రి చెప్పారు.

ఇటీవల జరిగిన పరిశీలనలు గుజరాత్ రాష్ట్రంలోని పెక్కు మన్నపురాతి నిధులను జయటపెట్టాయని, ఆయన తెలిపారు.

పున్నపురాతికి గుజరాత్ పెట్టింది పేరని, ఆ కారణంవల్లనే భారతదేశంలో ప్రథమ (1914) లో సిమెంటు ఫ్యాక్టరీ గుజరాత్‌లో నెలకొల్పబడిందనీ, ఇక్కడి సౌకర్యాలుండటమువలన, పైగా దేశంలో అయిదు సిమెంట్ ఫ్యాక్టరీలు రేయింబవళ్లూ విమరుగు లేకుండా ఉత్పత్తిని సాధిస్తుండటము వలన, పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పాలనిఆశిస్తున్నామని రాష్ట్రంలో సిమెంటు పరిశ్రమ అభివృద్ధిని సాధించటానికి ఈ పరిశోధనా కేంద్రం ఆవశ్యకంగా తోడ్పడగలదని డా-శాస్త్రి తెలిపారు.

చిట్టగాంగ్ జైలుపై 3వేలమంది మూక దాడి

కాల్పుల్లో ఒకరిమృతి, దొమ్మిలో 5మందికిగాయాలు

ఢాకా, మే 2

చిట్టగాంగుజైలులో నేడు పాకిస్తాన్ పోలీసులు కాల్పులు జరపగా ఒకరు చనిపోయారు. మరో 10 మంది గాయపడ్డారు. ఒక ఖైదీకను విడుదల చేయించాలని మూడువేలమంది మూక జైలుమీదికి దాడికిరాగా ఈ కాల్పులు జరిగాయి.

తర్వాత జరిగిన దొమ్మిలో మరో 34గురు గాయపడ్డారు.

సాయుధులై వచ్చిన మూకవార్డర్ల క్వార్టర్లపైకి లాటీలు చేరాయి కూడా.

ఈ మూక విడిపించదలచుకున్న ఖైదీకను ఆపహరించగా హైకోర్టులో అఖైదీకను తక్షణి అప్పగించాలని తీర్పు ఇవ్వబడింది. తీర్పు అమలుజరిపేవరకు ఖైదీకను భద్రతకోసం జైలులో ఉంచారు.

చిట్టగాంగ్ అంతటా భద్రతా కార్యక్రమాలు గైకొనబడి సమావేశాలు నిషేధించబడ్డాయి.

